


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 2 జూన్ 2025 పేజీలు 8


## 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నేడు నిర్వహించనున్న 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తిఅయినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో సోమవారం 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య అతిథి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి హాజరై ఉదయం 10:00 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలంగాణ వేడుకలకు సందర్భంగా పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించే కార్యక్రమా వివరాలను ఈ సందర్భంగా వివరించారు. సోమవారం ఉదయం 9-40 గంటలకు జిల్లా ఎస్పీ వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారని, ఉదయం 9-45 గంటలకు జిల్లా కలెక్టర్ వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి తెలంగాణ ఆవిర్భావ వేడుకల జిల్లా ముఖ్య అతిథి జి చిన్నారెడ్డి ఉదయం 9 గంటల 50 నిమిషాలకు తెలంగాణ ఆవిర్భావ వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి న అనంతరం 9-52 గంటలకు అక్కడే ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నాము వద్ద అమరవీరులకు పుష్పగుచ్ఛాలతో శ్రద్ధాంజలి ఘటిస్తారని, తదనంతరం ఉదయం 10-00 గంటలకు ముఖ్య అతిథి జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారని తెలిపారు 10-05 గంటలకు పోలీసుల కవాతు నిర్వహణ ఉంటుందని,ఉదయం 10-15 గంటలకు ముఖ్య అతిథి జిల్లాలో చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధి పనుల వివరాలను వివరిస్తూ జిల్లాను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. 11-00 గంటలకు ఏర్పాటుచేసిన కార్యక్రమాలు ఉంటాయని, ఉదయం 11:30 గంటలకు వందన సమర్పణ తో కార్యక్రమం ముగుస్తుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలియజేశారు. జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, మేధావులు, పాత్రికేయులు ప్రజలు విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి రావాలని జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో అత్యంత ఘనంగా నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా ఆహ్వానించారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో వేడుకల నిర్వహణ
- మంత్రి జూపల్లి కృష్ణా రావు ముఖ్య అతిథిగా జాతీయ పతాకం ఆవిష్కరణ
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్ కార్యాలయం)లో నిర్వహించే వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల కు సంబంధించి స్టేజి,సీటింగ్ ఏర్పాట్లు, వివిధ శాఖల అభివృద్ధిని తెలిపే విధంగా ఏర్పాట్లు చేసిన స్టాల్స్,సౌండ్ సిస్టం ఏర్పాట్లు కలెక్టర్ పర్యవేక్షించి అధికారులకు సూచనలు చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి గా రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖామాత్యులు జూపల్లి కృష్ణా రావు ఉదయం 9 గంటలకు అమరవీరుల స్మారక స్థూపం, ఆర్ & బి అతిథి గృహం, మహబూబ్ నగర్ వద్ద నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం9.30 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, మహబూబ్ నగర్ వద్ద మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తారని తెలిపారు. ఉదయం 9.40 గంటలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై మంత్రి సందేశం ఉంటుందని అన్నారు. ఉదయం 10 గంటలకు తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులకు సన్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10-20 గంటలకు విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఉదయం 11 గంటలకు స్టాల్స్ సందర్శన, ఉదయం కార్యక్రమ ముగింపు, తదుపరి తేనీటి విందు వుంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలకు మద్దతివ్వాలి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఈరోజు వనపర్తి మండలంలోని చిమన గుంటపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షతన ఒకే దేశం ఒకే ఎన్నిక వన్ నేషనల్ వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో 60 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రజా ఆర్థిక వ్యవస్థలో దేశాన్ని అధః పాతాళానికి పరిమితం చేస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన 11 ఏళ్ల పాలనలో అమెరికా చైనా తర్వాత మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టారని స్వాతంత్రానంతరం నాటి ప్రధానమంత్రి నెహ్రూ జెమిని ఎన్నికలు నిర్వహించగా తదనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల రాజకీయ నేతలతో పార్లమెంటు శాసనసభ స్థానిక ఎన్నికలు వేరువేరుగా నిర్వహించుతూ ఎలక్షన్ కోడ్ ల పేట దేశాన్ని అభివృద్ధి చెందకుండా కమ్యూనిస్టు పార్టీతో కలిసి ముస్లిం టెర్రరిస్టుల చందాలకు అలవాటు పడి దివాలా తీయించారని మొన్న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పెహల్గాం దాడి కూడా ముస్లిం హిందువుల మధ్య మత ఘర్షలను తెరలేపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేయాలనుకున్న టెర్రరిస్ట్ దేశాలకు ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత రక్షణ వ్యవస్థ యొక్క ప్రతిభాపాటవాలను ప్రపంచానికి తెలియజేయడం జరిగిందని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలబెట్టాలంటే, శాసనసభ శాసనమండలి పార్లమెంట్ ఎన్నికలు ఒకేదపాలో మరియు స్థానిక ఎన్నికలు ఒకే దపాలో జరిగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు భారతదేశాన్ని మొదటి స్థానం అడ్డుకోవడం ఎవరికి సాధ్యం కాదని దీనికి ప్రతి ఒక్కరు కూడా అవగాహన కల్పించుకొని వన్ నేషనల్ వన్ ఎలక్షన్ ఒకే దేశం ఒకే ఎన్నిక జమిలి ఎన్నికలకు మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి,మండల అధ్యక్షులు సంత వెంకటేష్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు చిన్నయ్య యాదవ్,లక్ష్మీకాంత్ రెడ్డి,సత్యనారాయణ రావు,మధుసూదన్ రెడ్డి,కర్ణాకర్, నీలేందర్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మున్ననూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్,డిఎస్పి, పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ధీరమల్లు యాదవ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి వనపర్తి ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఎమ్మెల్యే మెగా రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు చేరిన వారిలో గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు డి కృష్ణారావు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్డాకుల దేవయ్య అడ్డాకుల ఆంజనేయ అగ్రలకు బాలకృష్ణయ్య అగ్రరపు శివ కావాలి యాదయ్య డి శివ ఏ తిరుపతయ్య వంగూరు రవి నవీన్ రెడ్డి గోకారి శేషు, యంగని మధు డిఎస్పి పార్టీ గ్రామ నాయకులు హరీష్ హరిబాబు నరసింహ లు కడువా కప్పుకున్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఆర్ సత్తన్న కే నరసింహ కావాలి రాములు రాజేశ్వర్ రెడ్డి కే చంద్రయ్య ఎం బాల పిరు బి శివ శంకర్ గౌడ్ కే శివ తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు, తమకు విద్య బుద్దులు నేర్పిన గురువులతో కలిసి ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారంతా కలిసి మొదట పాఠశాల ఆవరణలోని సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం ర్యాలీగా వెళ్లి గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. విద్యార్థులు వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానించారు. తిరిగి 34 సంవత్సరాలు తర్వాత కలుసుకున్న విద్యార్థులు అందరు ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకొని సంతోషపడ్డారు. తాము చదుకున్న పాఠశాల అభివృద్ధికై పూర్వవిద్యార్థులు రెండు బీరువాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ కు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు రాఘవ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస చారి, విష్ణువర్ధన్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో2005 -06 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి తమకు చదువు చెప్పిన గురువులను శాలువా,పూలభోకే ,పూలమాలతో గురువులను ఘనంగా సత్కరించారు. 20 సంవత్సరాలు జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ గురువుల యొక్క కీర్తిని పొగడుతూ తాము ఏ రంగంలో ఎలా స్థిరపడ్డామో మాకు విద్య నేర్పిన గురువుల గురించి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులకు జీవితంలో ఎలా స్థిరపడ్డాలో స్వయం ఉపాధి పనులు ఉన్నతంగా ఎలా ఎదగాలి చదువు ఏ విధంగా ఉపయోగపడుతుంది చదువు అనేది జీవనశైలి జీవన ప్రమాణాలను పెంచుతుందని గురువులు విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు జీవితంలో ఇంకా ఎదగాలని ఆశీస్సులు అందజేశారు. ఉపాధ్యాయులు గెజిటెడ్ హెడ్మాస్టర్ శంకరన్న ,అమృత్, తిప్పడం సీతారాములు ,శంభు లింగం ,చంద్రప్రకాశ్ రెడ్డి ,కాశప్ప మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులైన తోట్ల ఈదప్ప,లక్ష్మి ,జములప్ప ,అంజప్ప ,రాజశేఖర్ ,సంధ్య ,సునంద ,50 మందిపైగా విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2 న తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు కార్యక్రమం నిర్వహిస్తున్నందున, సోమవారం నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ ఈ ప్రకటనలో తెలిపారు.

## సమస్యలపై పోరాటంతో పాటు సమాజానీ అధ్యయనం చేయాలి




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు 5 రోజుల కాలం పాటు బోయపల్లి గేట్ , రైస్ మిల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్లో 5 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ఈ క్లాసులు విజయవంతగా కొనసాగాలని మొదటి రోజు క్లాసు శాస్త్రీయ ఆలోచన క్లాస్ బోధించడానికి జన విజ్ఞాన దర్శిని రమేష్ క్లాస్ బోధించాడు.ప్రారంభ సభలో ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ రాములు మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా అమలవుతున్న ఎన్ ఈ పై న్యూ ఎడ్యుకేషన్ పాలసీకి వ్యతిరేకంగా పోరాటం చేయడంలో ఎస్ఎఫ్ఐ ముందుండాలని వారు అన్నారు. శాస్త్రీయ విద్యా విధానం కోసం మరియు విద్యార్థుల సమస్యలపై ఎస్ ఎఫ్ ఐ నిరంతరం పోరాటం కొనసాగించాలని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకుడు కురుమూర్తి మాట్లాడుతూ ,ఈ జిల్లాలో ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన కామ్రేడ్ నరసింహ స్ఫూర్తితో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ముందుకు సాగుతుందని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చిన ఎస్ఎఫ్ఐ ముందుండి పోరాటం చేయాలని వారు అన్నారు. రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ,భవిష్యత్తు విద్యార్థి ఉద్యమానికి ఈ యొక్క క్లాసులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్ ఈ పై అమలు చేసే విధంగా ప్రయత్నిస్తుందని అన్నారు .భవిష్యత్తులో నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటామని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్ ఉపాధ్యక్షుడు కిరణ్, శ్రీకాంత్ వర్మ ప్రశాంత్ కన్వీనర్ పూజ, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్ భరత్,ఉపాధ్యక్షుడు నందు, రమేష్,రాజేష్,రాధిక నవ్య, శ్రీనాథ్ వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పృథ్వీరాజ్ పైన అక్రమ కేసును తొలగించాలి

### - బిఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు పానుగంటి రామచందర్



**బిజినపల్లి మేజర్ న్యూస్:** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర %జుజ% మెంబర్ బండి పృథ్వీ రాజ్ పైన పోలీసులు పెట్టిన, ఆధారాలు లేని అక్రమ కేసును తొలగించాలని బీఎస్పీ మండల అధ్యక్షులు పానుగంటి రాంచందర్ ఆదివారండిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో నిరంతరం ప్రజల పక్షాన, ప్రజా సమస్యల పైన పోరాడుతున్న బీఎస్పీ పృథ్వీరాజ్ పైన అక్రమ కేసును బనాయించడాన్ని తీవ్రంగా ఖండించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో బీజేపీ, బిఆర్ఎస్ ,మిగతా పార్టీలన్నీ ఎన్నికలకు ఆర్నెల్లు ముందుగా ఓట్ల కొరకు హడావిడి చేస్తే, ఎన్నికలు ఉన్న లేకున్నా ప్రజాసమస్యల మీద నిరంతరం బీఎస్పీ పోరాటం చేస్తుందని అన్నారు. తూడుకుర్తి గ్రామంలో ఇరు వర్గాలకు సంబంధించిన వ్యక్తిగతమైన పంచాయతీలో తన ప్రమేయం లేకుండానే ఎలాంటి నిజ నిర్ధారణ లేకుండానే అక్రమ కేసు పెట్టడం సరికాదని హెచ్చరించారు. నిబద్ధత గల,యువ నాయకుడు పృథ్వీరాజ్ ప్రజా సమస్యల పైన ప్రశ్నిస్తున్నందుకు ఓర్వలేకనే అక్రమ కేసులు బనాయించారని దుయ్యబట్టారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లు గా వ్యవహరించడం శోచనీయమని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో సామాన్య ప్రజలకు మరియు పేద వర్గాలకు భద్రత కరువైందని అన్నారు. ప్రజల పక్షాన,ప్రజా గొంతుక ఉన్న పృథ్వీ రాజ్ పైన పెట్టిన కేసు ను తొలగించకపోత బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టేపు శివకృష్ణ, బోనాసి భాస్కర్, కావలి మల్లేష్,శ్రీను,రాము ,బాలరాజు బీవీఎఫ్ వెంకటేష్, లెట్ల శ్రీహరి,రమేష్ లు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించడమే కాంగ్రెస్ లక్ష్యం.

### - కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బృంగి ఆనంద్ కుమార్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాజ్యాంగాన్ని పరిరక్షించడమే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు సంజాపూర్ గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జగన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోరెటి శ్రీను, రేష్మ బేగం, పుస్తకాల రాహుల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆంజనేయులు, లక్ష్మయ్య, గ్రామస్తులు బక్కయ్య, మల్లేష్, నిరంజన్, బాలస్వామి, రామకృష్ణ, శ్రీను, వెంకటేష్, బ్రిం యూసఫ్, పెంటయ్య, బాలయ్య, శ్రీను, వెంకటేష్, పరంధాములు తదితరులు ఉన్నారు.

## వీరశైవ లింగాయత్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు



**మహబూబ్‌నగర్ టౌన్, మేజర్ న్యూస్ :** యస్‌యస్‌సి, ఇంటర్ పరీక్షలలో ప్రతిభ కనబర్చిన వీరశైవ లింగాయత్ విద్యార్థులకు ఎంప్లాయీస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిభ పురస్కారాలు అందించారు. తువ్వగుట్ట వద్ద ఉన్న బసవభవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. 10వ తరగతిలో 26 మంది విద్యార్థులు, ఇంటర్‌లో 14 మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చినందుకు వారికి పురస్కారాలు అందజేశారు. అదే విధంగా పదవి విరమణ పొందిన కుల బంధువులైన 7 గురు రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ అసోషియేషన్ అధ్యక్షుడు కె. మల్లిఖార్జున్, ప్రధాన కార్యదర్శి రవిందర్, కోశాధికారి నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డా॥ కె. జీవన జూనియర్ సివిల్ జడ్జ్, స్వర్ణమల్లిక హాజరయ్యారు.

## సిలిండర్ పేలి బొలెరో వాహనం దగ్ధం

### - తృటిలో తప్పిన పెను ప్రమాదం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** బొలెరో వాహనంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా వాహనంలో ఉన్న సిలిండర్ కు విద్యుత్ సరఫరాతో వాహనం దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా,కోస్గి మండలం,ముశ్రిఫా గ్రామానికి చెందిన నరేష్ అనే వ్యక్తి మండల పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ అమ్మవారికి తన మొక్కులు చెల్లించుకోవడానికి తన బంధువులతో కలిసి ఆదివారం బొలెరా వాహనంలో వస్తుండగా మైసమ్మ ఆలయ సమీపంలో మండల,జిల్లా కేంద్రాలను కలిపే ప్రధాన రహదారిపై వాహనంలో షార్ట్ సర్క్యూట్ తో వాహనంలో ఉన్న సిలిండర్ కు కరెంటు సరఫరా కావడంతో పెద్ద మంటలు చెలరేగాయి,దీంతో వాహనంలో ఉన్న వారందరూ కిందికి దూకి తమ ప్రాణాలను కాపాడుకున్నారు. అక్కడున్నవారు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. వాహనంలో ఉన్నవారి అప్రమత్తతతో ఎలాంటి ప్రాణానష్టం జరగలేదు.

## బెనిఫిట్ సాధించిన అంగన్వాడీలకు జేజేలు .




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రిటర్మెంట్ బెనిఫిట్ జీవో దశలవారీగా అంగన్వాడీలు పోరాటం చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం రిటర్మెంట్ జీవో 8 జారీ చేయడం జరిగిందని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు ) జిల్లా అధ్యక్షులు శ్రీమతి శశికళ జిల్లా కార్యదర్శి శ్రీమతి మంజుల సిఐటియు జిల్లా అధ్యక్షులు జి వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి బండమీది బాల్ రామ్ లు సంయుక్తంగా ఆదివారం రోజు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. పట్టు వదలని విక్రమార్కుల్లా అంగన్వాడి పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం దిగి వచ్చిందని పోరాడి పదవీ విరమణ ప్రయోజనాలు ఉపాధ్యాయులకు 2లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయాలు సాధించిన అంగన్వాడీలకు జేజేలు తెలిపారు. ఈ జీ ఓ సవరించి గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2024 జూలై నుంచి రిటైర్డ్ అయిన అంగన్‌వాడీలకు కూడా వర్తింపజేయాలన్నారు.

## 100 కిలోల నకిలీ పత్తి విత్తనాల పట్టివేత: మరికల్ ఎస్సై రాము.



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రానికి చెందిన 1)జి. శ్రీనివాసులు మరియు 2)ధన్వాడ మండలం, హనుమాన్ పల్లి గ్రామానికి చెందిన డొంకాల వెంకటయ్య అనే వ్యక్తులు మరికల్ లోని కుమ్మరి వాడలో శ్రీనివాసులు కు చెందిన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచి నకిలీ పతి విత్తనాలు నిల్వంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ మరికల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 100 కేజీల నకిలీ పతి విత్తనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి వ్యవసాయ అధికారి షేక్ మీహిజర్ రెహమాన్ పంచనామా అనంతరం శ్రీనివాసులు, వెంకటయ్య ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాము తెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా రైతులకు నకిలీ, కాలం చెల్లిన పత్తి విత్తనాలు, నాసిరకం ఎరువులను అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై రాము హెచ్చరించారు.

## డిగ్రీ అడ్మిషన్లకు ఈనెల 8 న చివరి తేది

**మక్తల్ మేజర్ న్యూస్ :** డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరుటకు దోస్త్-2025 ద్వారా రెండో విడత రిజిస్ట్రేషన్ ఈనెల 8 వరకు చేసుకోవచ్చని మక్తల్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఈ నారాయణ గౌడ్ తెలిపారు. అనంతరం రెండో విడత ప్రచారానికి సంబంధించిన ప్రచార పోస్టర్ ను కళాశాల అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొదటి విడతలో రిజిస్ట్రేషన్ చేసుకోనని వారు, మొదటి విడతలో సీట్లు పొందని వారు రెండవ విడత ద్వారా సీట్లు పొందవచ్చని తెలిపారు. మొదటి విడతలో సీట్లు పొందిన వారు వెంటనే సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని తెలిపారు.




# 30 వసంతాల తరువాత అపూర్వ కలయిక




**జడ్చర్ల మేజర్ న్యూస్ :** స్థానిక డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1993-96 బ్యాచ్ బీఎస్సీ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు 30 వసంతాల తరువాత కళాశాలలోని అలుమ్ని అసోసియేషన్ హాల్ లో సమావేశం ఏర్పాటుచేసుకున్నారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరికొకరు బాగోగులు తెలుసుకున్నారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధిని పరిశీలించిన పూర్వ విద్యార్థులు కళాశాలలో ఏర్పాటుచేసిన తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను సందర్శించి గార్డెన్ సమన్వయకర్త డాక్టర్ సదాశివయ్య గారిని అడిగి వివరాలు తెలుసుకన్నారు. గార్డెన్ కు అవసరమైన నెట్ హౌస్ ఏర్పాటు గురించి వారు అడగగా స్పందించిన పూర్వ విద్యార్థులు సుమారు రెండు లక్షల వ్యయంతో ప్రత్యేకంగా ఒక నెట్ హౌస్ ను స్వయంగా తామే నిర్మించి ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి అనుమతినిచ్చిన కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సుకన్యకి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గార్డెన్ ను అద్భుతంగా తీర్చిదిద్దిన డా. సదాశివయ్య ను ఇటీవల జీవవైవిధ్య పరిరక్షణ అవార్డ్ పొందిన రమాదేవిని శాలువా తో సత్కరించారు. అనంతరం తెలంగాణ బొటానికల్ గార్డెన్ లో మొక్క నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సమన్వయకర్తలు భాస్కర్ యలకంటి, డాక్టర్ సరయు భరత్ గౌడ్, పంద్ర ప్రగడ వెంకటేశ్వరరావు, రత్నశేఖర్ కల్వోజు, మేడిశెట్టి శ్రీనివాసులు, వడిత్యావత్ సర్దార్ నాయక్, చింతకాయల నాగరాజు, నాగిరెడ్డి, నాగేందర్, లక్ష్మి, స్వరూప, నీలిమ, ఇందుమతి, ఉమాదేవి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ విధులలో ఉత్తమ, కఠిన, సేవ పతకాలకు ఎంపిక





**గద్వాల మేజర్ న్యూస్:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ%శీ% జూన్ 2 పురస్కరించుకొని 2025 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ లోని వివిధ విభాగాలలో పోలీస్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఉత్తమ, కఠిన , సేవ పతకాలకు ఎంపిక చేయడం జరిగింది. జోగుళా%శీ%బ గద్వాల్ జిల్లా నుండి వివిధ హోదాలో ఉన్న అధికారులు వారి విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సేవ, ఉత్తమ సేవ పతకానికి ఎంపిక అయినట్లు జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. ఉత్తమ సేవ పతకానికి ఎంపిక అయిన పోలీస్ అధికారులు. 1. టి.వెంకట్రాములు ఎ. ఎస్సై ధరూర్ పోలీస్ స్టేషన్ (ప్రస్తుతం ఎస్సై సి ఐ డి), 2. టి. ఆంజనేయులు ఏ ఆర్ ఎస్ ఐ పోలీస్ సాయుధ దళ కార్యాలయం.

సేవ పతకానికి ఎంపిక అయిన పోలీస్ అధికారులు.

1. అర్. రాజవర్ధన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, ఇటిక్యాల పోలీస్ స్టేషన్
2. టి. అమరనాథ్, హెడ్ కానిస్టేబుల్ ఆలంపూర్ పోలీస్ స్టేషన్. లు ఎంపిక కావడం జరిగింది.

ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ జిల్లా నుండి ఉత్తమ సేవ , సేవ పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులకు అభినందనలు తెలియజేశారు. విది నిర్వహణను బాధ్యతా తో నిర్వహించిన వారికి డిపార్ట్మెంట్ లో తగిన గుర్తింపు తప్పక లభిస్తుందని, జిల్లా పోలీస్ యంత్రాంగం అంత కూడా తమ విధులను భాధ్యతగా నిర్వర్తించి మరింతగా ప్రజల మన్ననలు పొందుతారని ఆకాంక్షించారు.



# బలమైన ఆహారంతో దేహదారుడ్యాన్ని పెంచుకోవాలి

## - డాక్టర్ కార్తీక్ గందె, అమృత్




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బలమైన ఆహారంతో దేహదారుడ్యాన్ని పెంచుకోవాలని ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కార్తీక్ గందె, డాక్టర్ అమృత్ విద్యార్థులకు సూచించారు. వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత ఆర్మీ అగ్ని వీర్ శిక్షణ శిబిరంలో భాగంగా ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట భవనంలో విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎత్తు, బరువు, ఈ ఎన్ టి, డెంటల్, కంటి , ఆరోగ్య రుగ్మతల పరీక్షలను డాక్టర్లచే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సేవలో పాలు పంచుకోవడం అంటే ఎంతో గొప్ప విషయం అన్నారు. దేశ రక్షణ ఏ మొదటి కర్తవంగా భావించి ఆర్మీలో చేరేందుకు విద్యార్థులు నిర్ణయం తీసుకోవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. పుట్టి పెరిగిన ఊరికి దేశానికి సేవ చేయడం అంటే అదృష్టంగా భావించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. వారియర్స్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ రవికుమార్ గౌడ్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ గగన్, వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు ఆర్మీ, సురేందర్, వెంకట్ రామ్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగాలు సాధించాలని ఆశిస్తున్నా... డాక్టర్ కే. రాజ్ కుమార్ రెడ్డి వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత ఆర్మీ... అగ్ని వీర్ శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే. రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రక్షణ రంగంలో ఉద్యోగాలు రావాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ రవికుమార్ గౌడ్, వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు (ఆర్మీ) తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి సేవ చేయాలనే ఆలోచన గొప్పది -రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆర్మీ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అభ్యర్థులకు వైద్య పరీక్షలు చేశారు. ఆర్మీ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు సాయంత్రం స్టడీ మెటీరియల్ ను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అభ్యర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మీలో చేరి దేశానికి సేవ చేయాలనే సంకల్పం చాలా గొప్పదని అన్నారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ రవికుమార్ గౌడ్, వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆర్మీ ఆంజనేయులు, అధిక సంఖ్యలో అభ్యర్థులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, శివరాజ్, వై.సంతోష్, నందుకుమార్, నాగురావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమము ఈ నెల 2న రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2 న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహి స్తున్నందున, సోమవారం నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమమును రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ప్రజలు గమనించాలని కోరారు.

## ఉన్నత విద్యకు వెళ్ళే పేద విద్యార్థుల సహాయం



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పదోవ తరగతి పూర్తి చేసుకొని ఉన్నత చదువుల కోసం కాలేజి కి వెళ్తున్న పేద విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, బ్యాగులు, వాటర్ బాటిల్స్ అందజేసేందుకు హెల్పింగ్ హార్ట్స్ పనిచేస్తుందని స్వచంద సంస్థ ప్రతినిధి చంద్రకాంత్ అన్నారు. ఆదివారం మండలంలోని గంగాపూర్ గ్రామంలో హెల్పింగ్ హార్ట్స్ సంస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఈ సంఘం గ్రామాస్తులతో కలిసి ప్రతి ఒక్కరి నుండి ప్రతి నెలా రూపాయలు 100 విరాళం సేకరించి గ్రామంలోని పదవ తరగతి పూర్తి చేసుకుని పై తరగతులకు వెళ్తున్న ఉత్తమ విద్యార్థులకు కావలసిన బ్యాగ్లు, పెన్స్ , ప్యాడ్స్ , వాటర్ బాటిల్స్ తగిన సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే 10వ తరగతి పరీక్షల ముందు విద్యార్థులకు కావలసిన ప్యాడ్లు, పెన్నులు అందజేశామన్నారూ. ఇంకా విద్యార్థులకు కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు పెద్ద మొత్తంలో కావాలిసిన, చేయాల్సిన కార్యాచరణ ఏర్పాటు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు . సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గంగాపూర్ గ్రామ యువకులతో పాటు హెల్పింగ్ హార్ట్స్ సంస్థ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

## ముగిసిన వేసవి శిక్షణా శిభిరం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** విద్యార్థులు ఈ ఆధునిక కాలానికి అనుగుణంగా పోటీ తత్వాన్ని అలవార్చు కొని అన్ని రంగాల్లో రాణించాలని హెచ్. బసవలింగం , ఏ. చంద్రశేఖర్ లు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని పాలెం గ్రామం లోని శ్రీ టి.ఎస్.ఏం హైస్కూల్ లో గత 29 రోజులుగా విద్యార్థులకు 1991-1996 పూర్వవిద్యార్థులు నిర్వహిస్తున్న చిత్రలేఖనం, భారతీయ సంస్కృతి, సంప్రదాయలు కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈసందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందచేశారు. శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు వేసవి శిబిరం దృపపత్రాలు అందచేశారు. కార్యక్రమానికి సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సురేష్ బాబు, తిరుపతయ్య, చంద్రశేఖర్, మధుసూదన్, బుచ్చయ్య, ప్రమోద్ కుమార్, జగత్ రెడ్డి, రాములు, జి.నర్సింహారెడ్డి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ,జొన్న విత్తనాలు ఉచిత పంపిణీ

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలో తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రతి క్లస్టర్ నుండి ముగ్గురు రైతులకు వరి మరియు మొక్కజొన్న విత్తనాలు ఉప్పునుంతల రైతు వేదిక దగ్గర అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఉప్పునుంతల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు .ఈ కార్యక్రమానికి మండల కేంద్రంలోని ప్రతి గ్రామ రైతులు, ప్రజాసంఘాల నాయకులు ,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## 27 వ విజయవంతమైన కింగ్ చోటో ఖాన్ కరాటే ఉచిత శిక్షణ శిబిరం.

- ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి వెంకటేశ్వర్లు .
- కింగ్ షోటోకాన్విద్యార్థులక సర్టిఫికెట్లప్రధానం.







**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** కింగ్ షోటోకాన్ విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ లో రాణించాలని డి.ఎస్.పి వెంకటేశ్వర్లు అన్నారు. కింగ్ షోటోకాన్ ఆధ్వర్యంలో స్థానిక షాసాబ్ గుట్టలోని అల్ నూర్ స్కూల్ లో 27వ వేసవి ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డి.ఎస్.పి మాట్లాడుతూ వేసవిలో ప్రతి ఏడాది ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించి విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ నేర్పడం విద్యార్థులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో ప్రతిభ కనబరిచి సత్తా చాటే విధంగా శిక్షణ ఇస్తున్న మాస్టర్ జహంగీర్ భాషా ఖాద్రి ని అభినందించారు. ప్రస్తుత సమాజంలో ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలన్నారు. ముఖ్యంగా బాలికలు కరాటే శిక్షణ తీసుకోవాలని కోరారు. టూ టౌన్ సిఐ ఏజాజుద్దీన్ మాట్లాడుతూ జహంగీర్ పాష ఖాద్రి గత కొన్నేళ్ల నుంచి విద్యార్థులకు కరాటే శిక్షణ ఇస్తుండడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు కరాటే లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహంగీర్ పాష ఖాద్రీ మాట్లాడుతూ 27 సంవత్సరాలుగా ఉచిత కరాటే శిక్షణను ఇస్తున్నానని ఈ సంవత్సరం గాంధీ రోడ్ స్కూల్, ఆల్ నూర్ స్కూల్, నాగార్జున స్కూల్ లలో 300 మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ లోకరాటే, కిక్ బాక్సింగ్, జూడో, ఉషు, బాక్సింగ్, యోగ, కర్ర సాము లో ఉచిత శిక్షణ ఇచ్చానని దీనిలో ఎక్కువ మంది బాలికలు శిక్షణ తీసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కింగ్ షోటో కాన్ ఫౌండర్ జహంగీర్ పాష ఖాద్రీ, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, సయ్యద్ తఖియోద్దీన్, ఖాజా, యోగ కోచ్ బాలమని తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- జి ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా లో పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉందని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధమని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని తెలిపారు. 30 పోలీస్ ఆక్ట్, జూన్ నెల 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవస రమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసుల ను నమోదు చేయబడతా యని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించి నట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వ హించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమ తులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## జూన్ 3 నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా జూన్ 3 నుంచి 17 వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఉప్పునుంతల మండల తహసిల్దార్ కే ప్రమీల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామ ప్రజలు, రైతులు ఏవైన భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ సదుస్సులలో పాల్గొని సాదా బైనామా, పట్టా, సీలింగ్, లావని పట్టా, పోడు భూములు వివిధ భూ సమస్యల పరిష్కారానికి అర్జీ దారుల నుండి ఆధార్ కార్డ్, ఓల్డ్ పాస్ బుక్, కొత్త పాస్ బుక్ జిరాక్స్లను దరఖాస్తుదారుల నుండి స్వీకరించనుంది. రెవెన్యూ సదస్సులో రైతులకు అవగాహన కల్పించేందుకు పలు సలహాలపై రెవెన్యూ సదస్సులో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు.సదస్సులో దరఖాస్తు ఫారాలు ఉచితంగా దరఖాస్తదారులకు ఇవ్వనున్నట్లు తాహసిల్దార్ తెలిపారు. రెవెన్యూ అధికారులకు దరఖాస్తుదారులు మీ దగ్గర ఉన్న భూముల పత్రాలను జిరాక్స్ రూపంలో అందించాలని కోరారు. ఇట్టి విషయాన్ని మండల ప్రజలు గమనించి, సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ పేర్కొన్నారు. రెవెన్యూ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి రెవెన్యూ సదస్సుల గ్రామాల వారిగా కింది తేదీలలో నిర్వహించబడును. గ్రూప్ 1 లో తహసిల్దార్ ప్రమీల పాల్గొననున్న తేదీల వారిగా గ్రామాలు ఇవి. పెనిమెళ్ళ : జూన్ 3,లతీపూర్ : జూన్ 4, కొరటికల్ : జూన్ 5, ఉప్పునుంతల : జూన్ 6, వెల్టూరు : జూన్ 9, విగ్నేష్ పూర్ : జూన్ 10, తాడూరు : జూన్ 11, తిప్పాపూర్ : జూన్ 12, అయ్యవారిపల్లి : జూన్ 13, పిరాట్వానిపల్లి : జూన్ 16, రాయిచెడు : జూన్ 17. గ్రూప్ 2 లో డిప్యూటీ తహసిల్దార్ పరశు నాయక్ పాల్గొననున్న తేదీల వారిగా గ్రామాలు ఇవి. ఉప్పరిపల్లి : జూన్ 3, తిరుమలాపూర్ : జూన్ 4, జప్తి సదగోడు : జూన్ 5, రాజా నగర్ : జూన్ 6, మర్రిపల్లి : జూన్ 9, మామిళ్ళపల్లి : జూన్ 10, మొల్గర : జూన్ 11, పెద్దాపూర్ : జూన్ 12, దాసర్లపల్లి : జూన్ 13, లక్ష్మాపూర్ : జూన్ 16, కంసానిపల్లి : జూన్ 17 వరకు జరుగుతున్నట్లు గ్రామాలలో రైతు వేదికలు ఉన్న స్థలంలో నిర్వహిస్తున్నట్లు, రైతు వేదికలు లేని గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ ప్రమీల ఒక ప్రకటనలో తెలిపారు.

## ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం:

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, జూన్ 01 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ గారు కోరారు.

# వరి ధాన్యం ఆర్ఎన్ఆర్ రూ.2272

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ఆదివారం 5772బస్తాల వరి ధాన్యం వచ్చినట్లు,(ఆర్ఎన్ఆర్) ధాన్యం4,268 బస్తాలు కాగా,1010 ధాన్యం1,504బస్తాలు వచ్చినట్లు(ఆర్ఎన్ఆర్)సన్నరకం ధర క్వింటాకు గరిష్టంగా రూ.2,272ధర లబించినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ.1,612ధర లబించినట్లు,వరి దొడ్డురకం1010దాన్యం క్వింటాకు గరిష్టంగా రూ.1,973ధర పలికినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ.1,602ధర లబించినట్లు,మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
## గురువులకు ఘనంగా సన్మానం



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆది వారం2004.2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆనాటి గురువుల బోధన వల్లనే అందరు మంచి ఉన్నత స్థాయికి చేరుకొని ఉద్యోగం అవకాశాలను అంది పుచ్చుకున్నామని తెలియజేశారు పాఠ్యాంశాలు మాత్రమే కాక క్రమశిక్షణను జీవించే నైపుణ్యాలను విలువలను కూడా నేర్పించారని గురువులకు జీవితాంతం రుణపడి ఉంటామని పూర్వ విద్యార్థులు వివరించారు ఆనాటి చదువుకున్న రోజుల్లో కొన్ని జ్ఞాపకాలను గుర్తు చేసుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ను సంతోషంగా ఘనంగా జరుపుకున్నారు అనంతరము ఆనాడు విద్యాను నేర్పించిన ఉపాధ్యాయులు శ్రీనివాసులు మురళీధర్ రెడ్డి తిరుపతయ్య విజయకృష్ణ వెంకటరత్నం గోవర్ధన్ మహిపాల్ అనిత లను పూర్వ విద్యార్థులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు అదేవిధంగా మెమొంటోలు అందజేశారు. పూర్వ విద్యార్థులు చల్మారెడ్డి భాస్కర్ నరేందర్ రమేష్ మహేందర్ కవిత శశికళ సంధ్య నాగలక్ష్మి పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ సాయం.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** తిరుమలాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం అభివృధికి,మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ 2,50,000 రూపాయలు నగదు అందించారు.మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## మిడ్జిల్ లో నేడు జూన్ 2 తెలంగాణా అవతరణ దినోత్సవం వేడుకలు

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఉదయం 9:00 గంటలకు మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రభుత్వకార్యాలయలలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి , స్థానిక తహసిల్దార్ ,మండల వైద్యదికారి, ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. మిడ్జిల్ మండల ప్రజలు, గ్రామ పెద్దలు యువకులు వివిధ రాజకీయ పార్టీల మండల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన సంఘాల నాయకులు, మహిళా నాయకులు , అన్ని గ్రామాల పార్టీ నాయకులు. మాజీ సర్పంచులు, అన్ని పార్టీల మండల ,గ్రామ, అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మరియు మండల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల పాల్గొనవలసిందిగా మండల అధికారులు ఒక ప్రకటనలో కోరారు.

# పేద బిడ్డలకు చదువును దూరం చేయడమే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ

## - ప్రభుత్వం తక్షణమే సర్దుబాటు ప్రక్రియను విరమించుకోవాలి డిటిఎఫ్




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం ద్వారా దళిత, బహుజనుల, పేద వర్గాలకు చదువు దూరమవుతుందని ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను విరమించుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. గోవర్ధన్, జే. రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఈ వేసవి కాలమంతా ఉపాధ్యాయులకు, అధికారులకు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం, ఎంతో హడావుడి చేస్తూ మే మాసం మొత్తం ట్రైనింగ్లు, బాధ్యతలు, ఎన్రోల్మెంట్ పెంచాలని ఉపాధ్యాయులకు చెబుతూ, మరోపక్క ప్రాథమిక విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే ఈ సర్దుబాటు ప్రక్రియను తీసుకురావడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ప్రభుత్వానికి నిజంగా పేద వర్గాల బిడ్డలకు నైపుణ్యమైన విద్యను అందించాలనే తపన ఉన్నట్లయితే, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి కాకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడ్ని తరగతికి ఒక గదిని నిర్మించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వము తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు మే నెల ప్రతి శుక్రవారం పెడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని సూచిస్తూ, ప్రాథమిక స్థాయిలో 1 నుండి 10 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడని, 10 నుండి 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులని నియమించాలని చెప్పడం, ఒక అశాస్త్రీయమైన, అసంబద్ధమైన విధానాలని ఈ విధానాన్ని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది ఇది పేద ప్రజల బిడ్డలకు నైపుణ్య విద్యను అందకుండా చేయడంలో భాగమేనని, తద్వారా విద్యారంగాన్ని ప్రైవేటు శక్తులకు అప్పగించడం జరుగుతుందని ప్రభుత్వ విధానాలను తీవ్రంగా నిరసిస్తూ తక్షణమే సర్దుబాటు ప్రక్రియ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# జూన్ 3 నుంచి అచ్చంపేట రెవెన్యూ గ్రామాలలో భూ భారతి సదస్సులు. - తహసిల్దార్ సైదులు.

**అచ్చంపేట మేనేజర్ న్యూస్. :** జూన్ 3 నుంచి అచ్చంపేట రెవెన్యూ గ్రామాలలో నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి సదస్సులు రైతులు వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సైదులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమల్లోకి భాగంగా జూన్ 3 నుంచి 17 వరకు ఉదయం 9.గంటల నుండి సాయంత్రం 5.గంటల వరకు భూభారతి సదస్సులు నిర్వహిస్తున్నట్లు అచ్చంపేట మండల తహశీల్దార్ సైదులు తెలిపారు అధికారులు మూడు టీములుగా ఏర్పడి ఆయా గ్రామాల వారిగా సదస్సులు నిర్వహిస్తూ ఆ గ్రామ ప్రజల రైతుల ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే భూభారతి సదస్సులలో పాల్గొని 1)సాదా బైనామ పట్టా' 2)సీలింగ్'3) లావని పట్టా'4) పోడు భూములు ' దీవిద్ద భూ సమస్యల పరిష్కారానికి అర్జీదారుల నుండి 1)కొత్త పట్టాదారు పాస్ బుక్. లేదా పాత పట్టాదారు పాస్ బుక్ 2)ఏదైనా డాకుమెంట్స్ ఆధార్ కార్డ్స్ 3)సాధమైన పేపర్స్ ఇంకేమైనా వున్నచో తీసుకోని గ్రామసభ లో హాజరై దరఖాస్తు చేసుకో గలరని కోరారు. అంతకుముందుకు తహశీల్దార్ సైదులు మాట్లాడుతూ ఆయా గ్రామాల టీం అలాట్ చేశామని ఆ టీం ల ద్వారా దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించాల్సి ఉందని తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## - ఉపాధ్యాయులకు ఘన సత్కారాలు..





**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలోని సితార గ్రాండ్ లో 1999-2000 సంవత్సర వివేకానంద విద్యానికేతన్ పదవ తరగతి పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వారు పాఠశాలలో చదువుకున్న విధానాలు,నేడు స్థిరపడ్డ అంశాలపై మాట్లాడుకుంటూ ఆత్మీయ భావాన్ని పంచుకున్నారు.చదువు నేర్పిన గురువులు కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, సురేష్, నరసింహ, శైలపతి, రంజిత్ కుమార్, బాలకృష్ణ, గీతా, సుధారాణి లకు పూలమాలల తో వారిని ఘనస్వాగతం స్వాగతించి వారిని శాలువాలతో ఘనంగా సత్కరిస్తూ అందించిన సేవలపై కొనియాడారు.కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**జడ్చర్ల మేజర్ న్యూస్:** జడ్చర్ల మండలం ఆలూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త తండాలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.బి .బాలకృష్ణ మాట్లాడుతూ ప్రధాని మోడీ రైతు పక్షపాతి అని కొనియాడారు. రైతులకు వ్యవసాయ ఖర్చుల ఇబ్బందులు గమనించి 50 కిలోల యూరియా బస్తా రూ.300, ఫసల్ భీమా, రైతు బంధు పతకం, సంవత్సరానికి 3 పంటలకు 6వేల రూపాయలు, అంతేకాకుండా వర్షాకాలం పంటలు వేయక ముందే అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటిం చరనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు శేకర్ రెడ్డి, నిరంజన్ నాయక్ , రామ్లు నాయక్, హన్మి యా నాయక్, దేశ్య, మణి, బుజ్జి, గోరి, సక్రి, శారద,తాండా వాసులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరణకు తరలిరండి

## - జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని నేటి ఉదయం 9:00 గంటలకు జడ్చర్ల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించే జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన, కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు ,ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ అవతరణ దినోత్సవ

# వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

✦ జూన్ 2న చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ

✦ కీసర చౌరస్తాలో అమరవీరులకు ఘన నివాళి




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్1):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. జూన్ 2న ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు.

ఇంతకుముందు ఉదయం 8.10 గంటలకు కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించి, అనంతరం కలెక్టరేట్‌కు చేరుకుని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.

వేదిక, భద్రత, వీఐపీల కూర్చొనే ఏర్పాట్లు, మీడియా ప్రతినిధుల వసతులకూ జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. సమావేశ స్థలాన్ని శుభ్రంగా



పతాకా విష్కరణ చేయనున్న చీఫ్ విప్ డా.పి. మహేందర్ రెడ్డి

సిద్ధం చేయడం, బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా చూడడం వంటి చర్యలు తీసుకుంటున్నారు. అవతరణ వేడుకలను గౌరవప్రదంగా, ప్రజల సందోహానికి అనుగుణంగా నిర్వహించేందుకు కలెక్టరేట్‌లో విస్తృత ఏర్పాట్లు కొనసాగుతున్నాయని జిల్లా అధికార వర్గాలు తెలిపాయి. అవతరణ దినోత్సవ వేడుకలకు కలెక్టరేట్ సిద్ధం..



# విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలి

### జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్0 1): చేతి వృత్తిదారులు, కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులైన చేతి వృత్తిదారులు కార్మికులు సద్వినియోగపరుచుకోవాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. ఆమనగల్లు మండలం, మున్సిపాలిటీలోని వడ్డేర కులస్తులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా విశ్వకర్మ యోజన పథకం క్రింద 12 మంది లబ్ధిదారులకు మంజూరైన పనిముట్ల కిట్లను ఆదివారం ఆచారి పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్, నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ మెంబర్ చెక్కల లక్ష్మణ్, కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ పార్టీ కో కన్వీనర్ నరసింహా, మాజీ కౌన్సిలర్ కృష్ణ యాదవ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ఆమనగల్ మండల



బిజేవైఎం అధ్యక్షుడు శ్రీనివాస్, గిరిజన యువ నాయకుడు నరేందర్ రాథోడ్, ఎర్రవోలు మహేష్, భగవాన్ రెడ్డి, శేఖర్, సీతారాం నాయక్, జంగయ్య, మల్లేష్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేడు- చౌదరి గూడెం మండల పరిధిలోని గ్రామాలలో పండుగ వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇళ్ల పడ్మారంలోశంకుస్థాపనలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:2): మండల పరిధిలోని అన్ని గ్రామాల లో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలు జోరందుకున్నాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివేంద్రాం పల్లి రాజు ఆధ్వర్యములో జరగుతుంది. షాద్ నగర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు రాజు ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాలకు భూమి పూజ లు చేస్తున్నారు. రాజు మాట్లాడుతూ మన ఎమ్మెల్యే శంకర్ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల లో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలు జోరందుకున్నాయి అని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అ నాడు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ. ప్రతి పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇంకా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, గృహ జో తి పథకం కింద 200. యూనిట్ల విద్యుత్ ను ఇస్తున్నామని. రైతన్నలకు సన్న వడ్ల కు గిట్టు బాటు ధర తో పాటు ప్రతి కింటకూ 500. రూపాయల బోనస్ గా ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన మహిళలందరూ తొందరలోనే ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి సుధ నర్సింలు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్, రామకృష్ణ, రాష్ట్ర ఎస్ సి సెల్ జాయింట్ కన్వీనర్ ఎర్రగడ్డ అశోక్, గ్రామ అధ్యక్షుడు నవీన్ గౌడ్, వెంకటేశ్ యాదవ్, దనగల్ల చందు, చెన్నిగారి వెంకటేష్, మోహన్, వెంకటేశ్, శాబాద్ ఆనంద్, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి

# ఆర్థిక సహాయం అందచేత



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బాల్యమిత్రులు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూన్ 01):** బాల్యమిత్రుడు మృతి చెందాడు అని తోటి మిత్రులు ఆర్థిక సహాయం అందజేసి తమ ఔరుధ్యాన్ని చాటుకు న్నారు. తూము కుంట మున్సిపాలిటీ శామీర్ పేట జిల్లా పరిషత్ పాఠశాల లో 1999-20 సంవత్సరంలో చదువుకున్న వంగ మహిపాల్ రెడ్డి ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు ఆదివారం రూ.70వేలు బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. మును ముందు ఏ అవసరమన్నా మేమందరం ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

# నేడు ఉదయం జాతీయ పతాకం ఆవిష్కరణ

★బి ఎం సి కమిషనర్ తో పాటు ప్రత్యేక అధికారి పి. శ్రీనివాస్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 01):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల రెండవ తేదీ సోమవారం ఉదయం8.45 నిమిషాలకు ప్రత్యేక అధికారి పి. శ్రీనివాసరెడ్డి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకం ఆవిష్కరించబడును అని పేర్కొన్నారు. తదుపరి 100 రోజుల కార్యక్రమం పై అవగాహన మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. కావున ఇట్టి కార్యక్రమానికి మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పుర ప్రజలు కాలనీ సంఘాల నాయకులు ఎన్జీవో సంఘాల సభ్యులు పాత్రికేయులు పాల్గొనాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి.సరస్వతి కోరారు.

# మాతృదేవోభవ అనాధాశ్రమంలో అనాధ మృతి



బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 01):ఏడాది క్రితం ఆర్టీసీ క్రాస్ రోడ్డు ప్రాంతంలో మతిస్థిమితం కోల్పోయి నిస్సహాయంగా రోడ్డుపైన పడుకుని ఉన్న శంకర్ కు మాతృదేవోభవ అనాధాశ్రమంలో ఆశ్రయము కల్పించడం జరిగిందని, ఆశ్రమ నిర్వాహకులు గట్టు గిరి తెలిపారు. ఆదివారం రాత్రి ఆరోగ్యం క్షిణించి ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో శంకర్ మృతి చెందారు. అతనికి సంబంధించిన కుటుంబీకులు ఎవరు లేకపోవడంతో ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి సాంప్రదాయ బద్దంగా సొంత కొడుకులా తలకొరివి పెట్టి దహన సంస్కారాలు నిర్వహించారు. ఇట్టి అనాధ దహన సంస్కారాలకు పూర్తి ఖర్చు నాదర్గుల్ మాజీ కార్పొరేటర్ శ్రీధర్ రెడ్డి అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ రోజులలో సొంత తల్లిదండ్రులనే పట్టించుకోని పరిస్థితుల్లో ఎవరూ లేని అనాధలకు అన్నీ తానై కంటికి రెప్పలా చూసుకుంటున్న గట్టుగిరిని అభినందించారు. అనాధలకు ఎంతో గొప్ప సేవా కార్యక్రమాలు అందిస్తున్న గట్టు గిరిని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నాదర్గుల్ మాతృదేవోభవ అనాధలు, ప్రజలు పలువురు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాంబాబు లేనిలోటు పూడ్చలేనిది బిజెపి,వి ఎచ్ పి నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా వి ఎచ్ పి అద్యక్షుడు డాక్టర్ రాంబాబు లేని లోటు పూడ్చలేనిదని బిజెపి,వి ఎచ్ పి నాయకులు పేర్కొన్నారు.డాక్టర్ రాంబాబు దశదిన ఖర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ రాంబాబు మృతితో హైందవ సమాజం పెద్దదిక్కు కోల్పోయిందని అన్నారు. అనతి కాలంలోనే రాంబాబు హైందవ సమాజం జాగృతి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.ఆయన ఆశయా లను కొనసాగించా లని పిలుపు నిచ్చారు.కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి నేత కన్న శివకుమార్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కృష్ణ,మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్, ప్రభంజన్, మోహన్, హన్మంతు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోట మైసమ్మ ఉత్సవాలు.




**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజపూర్ మండలంలోని చొక్కంపేట్ గ్రామంలో శనివారం నిర్వహించిన కోట మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల నాయకులు స్థానిక యువ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.































## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

### గద్వాల జిల్లా :

గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్,
ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల,
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350